నిస - గరీమపని - సరిగ - నిసరి - పనిస - మపని - సనిపమ -
విడు - వరాతగుర - కమల - విరుల - సరుల - సమిత-ములనుస
గ - రిమపనిదనిసా - రిగమసా - పసపా - రిగమసా
ర - సనిడెనుగనరా - పరమపా - వసకృపా - నిధివి సు -
రిమపనిదని॥ సా॥
బ్బకవివినుత॥ భా॥

పెండ్లికొడుకుమీద పాటలు.

70 ఖమాసురాగము— ఆదితాళము.

(పదివరో పాపిష్ట, మోస్తరు)

పెండ్లికొడక నీపెద్దతనమంత తెలసెను । పేరుప్రతిష్టకు తగినావు లే । ఇంట్లవాంకిండ్లల్ల విసువకతిరిగేటి । వీరుడవు శూరుడవు లే॥ పెం॥ మట్టిమెద్దెనను నామెద్దెగెలువగ । మానదనుచునీవు మాట్లాడెదా । ఘట్టిగ నేమునిగి దెగంగయనుచును । గాండ్రించి గలగలనాదగొట్టెదా॥ పెం॥ ముచ్చటలగుపనులు ముగియకముందర । మొండికాలో కట్టి అడ్డాడ్డెదా । నచ్చుగాను మొండిచేతులవానికి నువ్వులుదినుట్లునేర్పించెదా॥ పెం॥ హెచ్చులమారివై వేటపాలెముపోగ తన్నితల గుడ్డనుసీసిరిగ । యిచ్చకములింక విడిపించి వరఘాలి సుబ్బరాయార్చితుని సేవించుమేలుగ॥ పెం॥

71 ఆదితాళము.

(మగడైన మేనగలు, మట్టు)

ఇటువంటి పెండ్లికొడుకు నెక్కడజూడమే । యిటువినగదె యీయింపుముఖ యిదిచోద్యమే॥ ఇ॥ పిలువనిపేరంటములకును బిర బిరగనువచ్చు । చెలిచెప్పని వక్కపొద్దుకు అచ్చుగనడవడికలు హెచ్చు॥ ఇ॥ ఎక్కాడెక్కడ పెత్తనములకు నేగుదెంచునే । చక్కగతానక్క వినయము నెక్కడగాంచెనే॥ ఇ॥ గీచుబేరమూడునితని । గెలువరెవ్వ రు । పోచుకోలువాడని తెలిసిఃపిల్లనివ్వరు॥ ఇ॥ రాతికినాకు వాదమ నుచు । రంజలువాడట । నాతివినవె ఘూలి సుబ్బారాయనుతుగోలు వడట॥ ఇ॥

72. జంఝూటి—ఆదితాళము.

(నీకుయింకపిగ్గులేదా యింగ్లీషుచదువుచదివెదవా, మట్టు)

ఆహా పెండ్లికొడకనీకు । అరుణమమరెబాగుగా । ఊహింపగ లేకయింక । ఉచ్చారణకే వత్తువుగా ॥ఆ॥ పాపకంబనుపేరుతోడ । పం చలబ్బెముందుగా । పూనిసూత్రము కట్టకమునుపె । కట్నుమబ్బె విం తగా ॥ఆ॥ తలబ్రాలింక బోయకమునుపె । తగమధుపర్కములబ్బె నుగా । పోలగనాగబలిలో కట్టు । శిల్కుపంచలుచేరెనుగా ॥ఆ॥ బింక మింకదేలనీకేమింకశుల్కమమరునెగా । పెంకెతనమదేల ఘూలిసుబ్బ య్యార్చితుడెరుగునుగా ॥ఆ॥

ఆభోగిరాగం—ఆదితాళం.

(కుంటీవాడు వెంటనడువా, శైలి.)

తంటాదారి పెండ్లికొడుకేమంటాడో తనకథవినియు । తుం టారినడతగునికనేనంటే వింటూనుండును మటియు ॥ తం ॥ లాంఛనలే మియు జరుగుటలేదట । లాహిరిగామటనీకి । కొంచాపుకూటికి పాల్ప డి పంచాజేరిరి యీసరికి ॥ తం ॥ ఘనముగ తమరనుకున్నంతటి తగు

కట్నములేమియు గాంచగలేదట । వినవలె నింకాపీరలచరితము । విసువక సుబ్బార్చితుగొలువరట ॥ తం ॥

74 నాగానందినీరాగం—ఆదితాళము.

(పెంకితనము విడుపుమిక, మట్టు.)

పెండ్లికొడుకుచరితము నిదివినుడీ । ప్రియులందరుచనుడీ । కండ్లగనిన గనపడుభేషజమంతయు । ఘనులిటునేర్పుతో గనుడీ ॥ పెం ॥ స్కూలుకువెళ్లుదుననుచును చెప్పియు । షికారుబల్ చేసునటా । మేలనిసైకిలునెక్కియు యిలపడి । మోసంబనితలనోయడటా ॥ పెం ॥ కంపెనీలకడకరిగియు వారాంగనలను తనుచుగజేరునటా । సొంపిపనులువిచ్చలవిడిగాచేయుచు । సుబ్బార్చితు మదినెరుగడటా ॥ పెం ॥

పెండ్లికూతురుమీాది పాటలు.

75. కాంభోజిరాగము—ఆదితాళము.

(ఎంతమంచిదానవే వదిన, ఫణితి)

ఎంతమంచిపెండ్లికూతురవే । హేళనతెగజెందితి ॥ నెం ॥ వింతవింతగను జగమంతభేషుయనగ నో । రంతలపనులనెల్ల కొండంతలుచేసి । తందానవిందారగ కుప్పిగంతులతో వారివీరి । చెంతజేరిసంతసంబు నొందికుందెవింతలాడి ॥ నెం ॥ ఘడియమైన నింటకాలు నిలిపియుండకగడప । గడపతిరిగె పూజసేయనీకు ఘనమాకు । నుడివడినట్లు నడిబజారులలోననీవు । విడిబడి విహరించెటి నీవిధము తెలిసె చాలునడతే ॥ నెం ॥ సారాసముఖిలో సానికత్తెలవేషము విడిసం । సారసరసితో డను న్న సంసారమార్గదె । సారాము లేనివట్టి సాకూలచెంతనేల । సూరుడైన ఘూలి సుబ్బరాయ వినుతుగొలుచుచుండ॥ నెం॥

76. బేహాగ్ రాగము—ఆదితాళము.

(ఇకమానుముమానుము నీవీచింత, వలె)

ఓపెండ్లికూతుర నీవిటువినుమా ॥ నీ ॥ పండ్లుబెటికి పెట్టుదవది

ఘనమా । పూబోండ్లతో సాటిరావటనిజమా । కీర్తిగండ్లజూచిన చేర వేలగనుమా ॥ఓ॥ ఊహాపోహాలు లేకయుండునట । మొరులు । ఊత యిచ్చిన వినుకోవట । యెంతో । సాహసమును చేయనెక్కువట । యెంచి । చూడగపసిగోలవట ॥ఓ॥ చూడచిట్టిమొలుకయూచునక్కు । పట్టి । గోడలుత్రివ్వ పందికొక్కు । అనెడి । నుడితప్పక సిరుమొక్కు । ఘూలి । సుబ్బార్చితుడెరుగడె సీదుటక్కు ॥ ఓ ॥

77. బ్యాండుస్వరము—ఆదితాళము.

(పూలబంతులాడెనే, మట్టు)

పేరుగాంచిపొంగకే । పెండ్లికూతురింతకే ॥ పే ॥ పౌరుషములు పిమమింతటంతో । పరుప్రకూడదిది యొక్కటేనో ॥పే॥ వరమాలికమర కితవజ్రి । హారములుగొని తెచ్చి । సురుచిరముగమీకివ్వగనిక । సొంపుగావటనిమాకిచ్చి । నవెచనగా నిదిసరిగా । దనియనగా । సతివడిగా ॥పే॥ మారకోటిసమతేజ। స్వరూపుడు । మందరధరునోంకారుడు ప్రభుడు । ఘోరపాపాణ పువాసుప ఖగ । సుబ్బరాయనుతు నవ్విధగనుగోన ॥పే॥

బానమీాది పాటలు.

78. శంకరాభరణరాగము.

(గంగాధరసతి కొను, మారిరి)

పెద్దబానగారిభుజైన కడతపు । పడతిపిలగదే । ఒద్దికలేను సుద్దులుగూడియు రిద్ధియె తేలుగదే ॥పె॥ పరుప్రను నెంచక పదిలముంచక పదరుచుండునే । తారుమారుగా తారసిల్లుచు తగప్రలెంచునే ॥పె॥ అధములను పెడధములుచేయుచు సర్దుమీారునే । గార్ధభస్వరమూాతో గానముసేయుచు గంతులేయునే ॥పె॥ తగవులతాకట్లమూరియును పేరునుఘనుపొందెనే । అగడుచేయుచు ఘూలి సుబ్బారాట్ప్రభుని కొలువకుండునే ॥పె॥

79. సురటరాగము—ఆదితాళము.

(పోపోపోం, శైలి)

బాలావినవె । బానడతగవె ॥బా॥ వాలాయము తనువంక లుశంకలు ॥బా॥ పలుకవునకరిలో । పనివడిపిలచిన । తొలగకుత్తమక డు । తన్నెన్నియాడిన ॥బా॥ తెలిసినదొరులకు । తెలియగజేయను । తెలియకున్నతను । తెలిసికోజాలను ॥బా॥ పాటుతప్పినవి । పనులన్ను న్నవి । కూటికిగుడ్డకు । కూడగరానివి ॥ బా ॥ గెలిచేసినను । గోలనిత లచను ఘూలి సుబ్బరా । ట్పాలునిగొలువను ॥బా॥

నదినమీాదిపాటలు.

80. ఖమాసురాగము—చాపుతాళము.

(శేషైశేశూరులు ; మొస్తరు)

చాల్ చాలీపాటలు । మేల్ మేలీమాటలు ॥చా॥ నీలువాలుగను వేల మేలచలమేల మేలములచెలరేగెదవదినరో ॥ చా ॥ నోటికెమను యీాపీటలేరటని । పాటించెదవీతుళ్ళుపాటునిటు ॥చా॥ కన్నుగన్నుగన కున్ననిన్నుగను । చున్నవారమీావన్నెచిన్నెలిను ॥చా॥ పాటిగానునిపా టివారలీపాటనుండె నీ । మొగురుపాటువిను ॥చా॥ నిబ్బరమున ఖగసు బ్బన్పలినివిని । అబ్బురముగ తబ్బిబ్బులాడకిక ॥చా॥

81. కన్నడరాగము—రూపకతాళము.

(ఇనివ్యాభువూనెనీకు, ఫణిశి)

మదిపొంగిపోకెనీవు నదినరో ॥మ॥ నగజుంగనాపగఖాలకోరిన తలపోయువేల తగవేలగోల ॥మ॥ మిడి । మేలమైనసకల । లవి । చా లనీకుఘనత । విన । వేలతగినమాట । గణ । నేలమేూగను సేలపోల॥ ను ॥ విను । వారలంతనుగు । గను । నాకెనీప్రయోగ్గు । యని । చేర బోకితగ్గు గానుండవేల గాకున్నచాల ॥ మ ॥ లన । జాలికూడచేయు । తగు । మాలినట్టిపాపిము । మిది । ఘూలి సుబ్బరాయా । కనవంగనీను గాపాడశేయ ॥మ॥

82. హిందూస్తాని.

(మోహిరేషంకి, వలె)

అహాహావదిన అదురుటచాల్ । అదురూటచాల్ నిక । బెదరూటమేల్ ॥అ॥ సాహసములునీకు న్యాయంబె కాదె । మోహామ్ము జేర ముందరవున్నట్టి ।మోటన్లనుపిల్చుకాదె । మంచివేడుకాదె । ప్రైకీ మెక్కిపోక్ । ధరణినెల్లతిరిగి ఘూలి సుబ్బయార్యునెరుగకున్న । వారు వీరెవరినిన్ను । ఛీఛీయన్న వెరుగవే ॥అ॥

83. ఆదితాళము.

(మేలాయో, శైలి.)

వాట్ యూ మాయింగ్ మైడియ్యర్ వదిన వాదమేలనే । ఇటీజ్ నాన్ సెన్స్ యీవిషయంబులు యింకచాలునే॥వా॥ ఆల్ ది రెల్ టివ్ స్ ఆశ్చర్యంబులు అన్ని అందిరే । ఆల్ రైట్ నీవిక అందలమెక్కగ అబ్బురంబులే ॥వా॥ దటీజ్ వెరి బ్యాడ్డను దానిని మనసుకుదాపునుంచవే । ఇటీజ్ వెరిగుడ్డని చెడ్డలు నీయిచ్చనెంచకే ॥వా॥ పట్ యువర్ మాత్రిక చాలీసంగతి సంశోయించవే । పుట్ యువర్ వర్కల ఘూలి సుబ్బరాట్పాలుగాంచవే ॥వా॥

84. బేహాగ్ రాగము—ఆదితాళము.

(వాసాంపుపెంపుదంపుగమురంవు, మట్టు)

నీ । మాటపాటఝూట నిలుపువదిన । యీ । నీటుగట్టిపెట్టవే లన్నింక మొదిన । చీటిమాటికి కాలుదువ్వనదన । చూడ । కోటాలు దాటు మాటలునోటిపమున ॥ నీ ॥ సరసాములాడిన నింతలగవు । సరి దానవుగావని యంటెవగవు । సరిసూలు గనిరీ సఖ్యతవగవు । సరిసరి మాపాటినీవ్రతగవు ॥నీ॥ బోటినోటికి బుద్ధితెచ్చుకొనుమా । తోటివారలజూచిమైనగనుమా । బూటకములవీడ సత్యమనుమా । హాటము లేలను సుబ్బయార్చితుగనుమా॥ నీ॥

వదినమేలుకొలుపుపాట.

85. మలయమారుతము రాగం-ఆదితాళము.

(ధన్యుడేవ్వడో, మాదిరి)

మేలుకోగదే। మేలావదిన॥ మే॥ బాలసూర్యబింబముదయించె పఁజ। లెల్ల కాలకృత్యములుదీర్చిరి॥ మే॥ కోకరవికెనుతుంటపాట వీడియున్న। కోరిచూడవచ్చె పఁజలెల్లగు। నీకు ఇంక సిగ్గులేకయున్నదేల। నీరజాక్షి ఘూలిసుబ్బవినుతుడెనుగ॥ మే॥

వదినదంతధావనముపాట.

86. అభేరిరాగము.

(నా పాలిటినేమియనునో; మట్టు)

నీపండ్లుదోముకొనుమా। కడ। గండ్లమూరివదిన। యిటు। కండ్లజూచి సరగునపూబోండ్లలోన లేచి॥ నీ॥ మురువగొండిగనుమా। యిదె। సాగనారగొనుమా। కరుకుగలుగుబియ్యపు కనుసుచు। కర మరువుగనీకరమునందియు॥ నీ॥ రకరకపుభస్మమిదిగో। సఖివగలు చాలువినుకో। వకసారియునాగచ్చపుల్లగొని। హ్వాయలుగ సుబ్బాచి తుమదినెంచుచు॥ నీ॥

వదినతలంటుపాట.

87. సురటరాగము - చాపుతాళము.

(భజోతశలా; మట్టు)

రావేవదిన। తలంటెదనిటు॥ రా॥ రా॥ రా॥ ననవాగరికతయు న గలమానెలు। యిదెగొనివచ్చితివేవేగా॥ రా॥ తెల్లటికి సన్నతులు గొని వచ్చితి। కొల్లగళరమునజల్లగబూసెద॥ రా॥ జుంటితేనెపోసి తట్టును। కంటికెవెయిదికలకంటియో॥ రా॥ ఘూలిసుబ్బకవికృతిగనుగొని। నళినవిలోచనినాతిరో॥ రా॥

వదిననలుగుపాట.

88. ఖమాసురాగము- జల్వాతాళము.

(మదుపులుగ్గై కొనుము దేవ, మారిరి)

జలజనేత్రి వదిననీకు నలుగులిడెద రాగదే। అలుకలువలదింక కులుకు తళుకుబెళుకు లెంచవే॥ జ॥ విరివిగ నరవుప్పు కారములతో వ్రారె బాగుగా। నరయుగబహుమల్లజీడి రసముకలిసెవింతగా॥ జ॥ మంచిమరద గొండిచిత్రిమూలములనుగాంచవే। ఎంచగనీభాగ్యమేమె వంచనటని మెంచకే॥ జ॥ చిలుకలకొలికింకశిగ్గులేల లేచిరాగదే। ఘూలిసుబ్బరాయదాసకృతిని నందుకోగదే॥ జ॥

వదినస్నానముపాట.

89. సురటరాగము- ఆదితాళము.

(పోపోపోర, ఫణిత)

రావేవదిన। స్నానముచేయుగ॥ రా॥ వేవేగమెజని। వేగిరపాటు తో॥ రా॥ కడుగును గంజియు। గలసినగుంటలో। విమువకనీవిక వేగమె నందులో॥ రా॥ మజ్జలదారులుగలవిటుచాలగ। మజ్జియునునంములో మునుగుము మేలుగ॥ రా॥ పరిహాసమునకు బాల్పడగదవే। వరసుబ్బా ర్యతువరమునిగొలువవే॥ రా॥

* వదినచీరెలురెవికెలుపాట

90. జంఝూటి - ఆదితాళము.

(నానాటయాముని, మారిరి)

చీరెలనందవె। చీరవదిన। నేరములెంచకె। నేర్పిజాణ॥ చీ॥ సారతో। చక్కగజేసిరి। బాగుబాగుయను। బోలునుసేసరి॥ చీ॥ జనపరలతో। రెవికలునల్లిరి। అనయముగానిసి। వాదించుతరి॥ చిత్రమంతలు। కొత్తగచేసిరి। కొత్తగసేకొర। కై నేయించిరి॥ చీ॥ మేలిమిసరిగ। మిన్నగబోల్చుచు। ఘూలిసుబ్బకవి నుతుస్మరియుంచుచు॥ చీ॥

వదినతలదువ్వుపాట.

91. ధన్యాసిరాగం- ఆదితాళం.

(తనిదరనుఖియా. మట్టు)

వదినరో యిటురా। తలదువ్వెదనే॥ వ॥ యిదెయదననిమః మందు తలంచీ॥ వ॥ నీమునసెంతటి బిరుసైయున్నదో । నీకురులంతటి బిరుసేమే। అమగునుజనపనారంతటిసొబగిల । తామసమేలను గొదవలెనుండెనే॥ వ॥ వాసన జెండెటివేషచమురును। న సిగలట్టీయాపిచ్చిచమురు। శేషః గను చేరంపముదువ్వెగ। చేసెదసుబ్బాచ్చితు డెరుగగను॥ వ॥

వదినతిలకముపాట.

92. హిందుస్థానిరాగం.

(నచ్చుతజానమోరి, క్షైర)

తిలకంబు పసుపునీకు। తీర్చైనవదినరానె । తీవ్రంబులను నెంచు చున్ ॥ తి॥ బాలరావెరావేగ॥ తి॥ ,నిరంతరంబును। నిజంబెరుంగవు। విరించివ్రాలను। గనీ। వలెనీ। యిక నీ॥ తి॥ ఫరంగిలట్టిఫల । రసంబు రకములు। ధరించుసుబ్బయ। కృతినీ। మదినీ। వినీ॥ తి॥

వదినకాటుకపాట.

93. శంకరాభరణ- ఆదితాళము.

(ఈసరినీకీక, మాదిరి)

బూటకమేలనువదిన। కాటుకగొన పటలగునా । చీటికిమాటికనిటు నగునా। మాటలు పాటగనీలగునా॥ బూ॥ గూటిగూటిమసిదెచ్చి। వాట ముగా నూనెనుచేర్చి। మేటిగజల్లెడ్రసమునుజేర్చి । సూటిగనూతన సు న్నముగూర్చి॥ బూ॥ నీటుగకాకరపసరును పల్లె। రతులితముగజతపర్చి నూరితీ । మేటియౌనువరస్థూలిసుబ్బకవి । పాటనుబాడుచు బాగుగ రమ్మిక॥ బూ॥

వదినపసుపుపాట.

94. కాంభోజిరాగం- రూపకతాళము.

(ద్వాదశిపరీక్షమాచరించె, వలె)

భామినియిటురావెరావెవదినా। పసుపుబూసెదనునే॥ భా॥ వాసినిగనుచుండియును। వాసినిపీవధ్రుచుబరగి। యీసుకరములెరుగవు దరహాసమునుల్లాసముగద॥ భా॥ పాదయుగ్మములిటునిమ్మా। పసుపుమర్యాదలనుగొమ్మా భేదబుద్ధిమదినెంచకుమా। భావములను గుర్తెరుగుమా॥ భా॥ లోపములెన్నకున్నమా। లోపర్యపుచ్చెదమే। కోపమేల ఘూలిసుబ్బ। రాయవినుతుమదినెంచవే॥ భా॥

వదినగంధంపాట.

95. రీతిగౌళరాగం- ఆటతాళము.

(సుందరాంగుని, ఫణితి)

గంధమందగినందమానవదినయిందురాగదే। యెందుజూచినసుందరినినుగనుగొనుచుండిరే॥ గం॥ దావ్రికములన్ని తప్పకగలిపితారసిల్లకే। వాపినిచూపగవచ్చిరివనితలువాదమేలనే॥ గం॥ మేలుగలుగుమహాదావ్రికమున్నదిమేలమేలనే। వాలుగలిగిన నీహ్వాయలును గనిరింకవదలరునిన్నిపుపులే॥ గం॥ చిత్రిమూలపుగంధముతీసిరి చిత్రమైయున్నదిలే। అత్రపపుటదేల దూరిదగొండీరసము। మర్కైయున్నదిలే॥ గం॥ కాయమరయగబంగారుకాంతినిగల్గి। కళలుట్టిపముగాంచుమా। బాయకవసి ఘూలిసుబ్బరాయదాస। పాటనుమదినెంచుమా॥ గం॥

వదినఅత్తరుపన్నీరుపాట.

96. ఆదితాళము.

(మతిసెరవిమ్మతి, మాదిరి)

అత్తరుగొనుమిదెమేలుగావది॥ నాత్తరు॥ చిత్తమునను చిగు। రొత్తగమదితలు। కొత్తనునీవిటుగనుమావది॥ నాత్తరు॥ వన్నెచిన్నెలమ

రున్న వగునునీ। పన్నీరునుయిదెగోనుమూవది॥ నాత్తరు॥ మేలగుఆయలు లన్నియుగ్రుమ్మరె। ఘాలిసుబ్బకవి సూటిగావది॥ నాత్తరు॥

వదిననీడెముపాట.

97. సురటరాగం- ఆదితాళము.

(బనవాలీబసతామురారి, మట్టు)

ఇదెగోమ్మా్వదినావిడెంబు। యుకయిదె॥ మోదముకూడ మో నియతి। చోద్యమూనదేల॥ ఇ॥ జిల్లేడాకులు। చింతగింజలును। కొల్లగ తుమ్మయిగుళ్ళనుచేర్చి॥ మిదె॥ అలవాటులుమీకే వియొతెలుపుశి। అ లయకమేమం పెదమతిత్వరగా॥ ఇ॥ ఘాలిసుబ్బకవి కృతిగలపాటలు। మేలనిపాడుచు మేలమాడుచును॥ ఇ॥

వదినహారగానళిపాట.

98. శహానరాగం - ఏకతాళం.

(తమకమునిల్ప గకెంత, మట్టు)

అలుకలుమానుమువదిన। హారములేశెవమేం। పలువురుచూచి నపరుపుగనుంచును। పడతిరొనీకిదిపాటిగజెందును॥ అ॥ కుంకుమగింజల నూలల్। పోంకముగాగురిగింజల్। శంకలిడుమనిక వేపకాయలును। మంకులేలపల్లేరులుగూర్చెను॥ అ॥ నిండినవేడుకతోడన్। బెండులుచే ర్చిచూడన్। అండజాక్షిదండలునీదండను। నుండెనుగను సుబ్బాకవిను మహిమను॥ అ॥

వదినఛత్రిముపాట.

99. శంకరాభరణరాగం- ఆదితాళము.

(ఈధరనిహపరసాధనమే, పలె)

ఛత్రిముబహుమువదినలురారే। ఆత్రిములనుగనుగొనుడికమీరే। సూత్రిములను గుర్తెరుగగలేరే। గాత్రిములకు సౌకర్యముకోరే॥ ఛ॥ గాలికిమొండకుశొలసితిరా। గాసిలశ్రిమలను బొందితిరా। శోలితిరికన్న

స్థతజెందితిరా। చోద్యములనుగను శించితిరా॥ ఛ॥ పుల్లాకనిమదినెంచకుడీ। పుల్లయనుచు సిరసించకుడీ। పుల్లచుక్కలను కనుగొనుడీ। సున్నపు బొట్టులగని యిటుచనుడీ॥ ఛ॥ భేదములెంచుటకిదిమర్యాద। వాదములనువిడిపించుటఛేద। సుదినంబిదియని తలచగరాద। సుబ్బరాయకవి కృతినివ్వగలేద॥ ఛ॥

వదినచామరముపాట.

100. బేగడరాగం- ఏకతాళం.

(పిందుకేయరా, మోస్తరు)

చామరంబుతో। విసరెదానువదిన॥ చా॥ నల్లులూనుయీగల్। చీమలూను దోమల్। కొల్లగానుచేరె। రెవికెలోకిచేరె॥ చా॥ అధమమైనజంతు। జాలమూలమలముల్। సదమదించదేహ। మాదుపరిమెళించ॥ చా॥ ధరనపీనచామ। రంబునిడినొగనుమ। వరఘూలిసుబ్బ। రాయుపాటవినుమ॥ చా॥

వదినఅద్దముపాట.

101. అమీరుకల్యాణి- మధ్యాది.

(పంచతుండవత, ఘణితి)

అందరిలోనేనందగత్తెనః। అద్దముచూచుకోగదవేవదినః। మందుగసీకురుల్చిందులుద్రొక్కెనే। మందురోనలుగురువిందువునిందున॥ అం॥ కొమ్మరోసినోటితమ్మలోసిరెల్ల। కమ్మపక్కలను గృమ్మరుచుండెను। ఇమ్ముగహారముల్ చల్లాచెదరై। సమ్మతిమీరినలువైపులబారెను॥ అం॥ పరగగనీయద్దముమంచిదెకదె। పెంకుకుసన్నము మసిబొగ్గమరెను। సురుచిర మగునీసొబగులునదలెను। సుబ్బరాయకృతిసూటిగవొప్పెను॥ అం॥

వదినసభాతాంబూలముపాట.

102. సరసాంగిరాగం- జుల్వా.

(విందూలు చేసీరిగా, మట్టు)

తాంబూలమిచ్చితిమీ। గైకొమ్మానీసడతలనుమెచ్చితిమీ। డం బుమీరగవినోదంబు దేలెటివదిన। సంభావనిదెనీచర్యలన్ని టికనుచు॥ తాం॥ యెద్దెమద్దెనియంచకా। నీవావడ్డవాడిని కదియగా। సొడ్డుకూడగ మీయన్నదమ్ములువచ్చి। తెడ్డుతీసుకొని నడ్డిరగదన్నగ॥ తాం॥ గడప పూజలుచేయుటల్। వడియంచును వాసిపరికాశించగన్। మిడిమేలమిడి యేడవనగూడెననుచును। కడనుండివరఘూలిసుబ్బయార్చితుదలచి॥ తాం॥

వదినలాలిపాట.

103. బేహాగ్ రాగం- ఆదితాళము.

(గోపీనందన, మాదిరి)

లాలీయూగుమీలాగున వదిన। జోలపాడెదను జోకతోమదిన॥ లా॥ పల్లేరుకాయల। పానుపుపైన। కొల్లగతుమ్మ। ముళ్ళుచేకూడిన॥ లా॥ వంటిగనుండిన। కంటికికూరుకు। నంటలేదేమొనే। జంటనుతెచ్చె ద॥ లా॥ జాబులువ్రాసితివి। చేరిధారలిక। అబ్బురముగఘూలి। సుబ్బ యార్చితుదలచి॥ లా॥

వదినమంగళహారతిపాట.

104. జంఝూటి.

(మంగళమనిమంగళమని, మట్టు)

మంగళహారతులు గొనుమమాచినవదిన। రంగుగనీహొంగులు మామంగలతగున॥ మం॥ ఇరుగుపొరుగువారిచేరితగవులాడిన। వారుఆ గ్రహంబుతోడవచ్చియిచ్చిన॥ మం॥ కూరిమితో కాముకులనుగూడి యుండిన। వారిసతులువిడుకుకొనుచు। యిచ్చుచుండిన॥ మం॥ వాసిమీ రఘూలిసుబ్బయార్చుకొలువవు। దేశమంతతిరిగిఅలసి శోలసినావు॥ మం॥

వియ్యాలవారిమీఁది పాటలు.

105. ఖమాసురాగము—ఆదితాళము.

(వదినరో పాపిష్టి, మాదిరి.)

వియ్యాలవారెంత విర్రవీగుచునుందురో । వీరికథవింతలౌవినగ దరే । చయ్యానఅధికమౌ కయ్యాములనుబెంచి । వెయ్యారువిధముల తో వేధించిరే ॥వి॥ బాధుత్వమునుగాని పరగగ నితరయే సంబంధము నుగాని పాటించిరే । అందరు అందరె అరకాసుమొదలుగ అంతతమ సన్నిధికె ఆహ్వానమే ॥వి॥ మానాభిమానములు మంచుకైనను లేవు । మానరుగావీరి మంకుశంకల్ । పూని పరువుమర్యాదల పూనికలను బాసి । పూర్ణముగ బూనెదరు పిరికివంకల్ ॥వి॥ కట్టివిరచినట్టి మాట లుట్టిపడచేసి సం । తుష్టలౌచునుండరెపుడు శిష్టభేషజమ్ । అట్టహాస ములుమెండు సృష్టిజేయుపనులుబెండు । కొల్వరెపుడు ఘూలి సుబ్బరా యనుతు సంతతమ్ ॥వి॥

106. కన్నడరాగము—రూపకతాళము.

(ఆహా నేతాపనుండ నాదుసేనుమా, మోస్తరు)

ఆహావియ్యాలవారి అంతు తెలిసెనే । అలివేణి ॥ఆ॥ మోహాటిం చి తిరిగెదారు । ముందువెనుక లెరుగబోరు । సాహసంబుచేసెదారు । సాగవుయేపనులుబారు ॥ఆ॥ లేతలేతసారకాయల । చేతనైనవరకు శ కల । మతులములుగ జేయువిధుల । మరువకగనిచేతురబల ॥ఆ॥ కాల రీతినెరుగబోరు కలసిమెలసియుండజనరు । ఘూలి సుబ్బయాఖ్యధీరు । గాంచరువీరొకటకీరు ॥ఆ॥

తలుపుదగ్గఱిపాటలు.

107. ఆదితాళము.

(రాకేందువదన, ఫణితి.)

తామారసదన । తలుపూ । దియుమా ॥తా॥ నామాటవినవే

లనే । విమలోజ్వలాంగిరో । తమినిర్ । నిలుపర్ । మమతర్ । గన
కర్ ॥తా॥ మాధావతలుపు । దియనూ చనుమా ॥మా॥ రాధీకవ
రుడావని । రహిపేరుజెందగ ॥ విధిగా । నదియా । నిదియే । విధియా
॥మా॥ చిగురుబోణిరొయిట్టి । చిత్తవిభ్రమలేల । తగవా । తగువా ।
నగవా । మగువా॥ తా॥ దేవాదిదేవయింత । దీరోక్తులేలనయ్య । తవ
నే । వలునే । నవలర్ । విడితిర్ ॥మా॥ పతితోనీపౌరుషంబు । సతి
బల్కాశాస్త్రమంబు । పతియే । గతియా । పతియే హరియా ॥తా॥
కలతగునీమాటలాచె । చులకాన చేయతగున । జలధీ । శయన । జల
జ । నయన ॥మా॥ మధిరాక్షిమాటలేల । మదితడవునిల్వజాల । ము
దమా । రగనా । యెదనూ । గనుమా ॥తా॥ వేదాంతవేద్యదాశ ।
రథే ఘూలిసుబ్బరాయ । కవితా । వినుతా । చరితా । భరితా ॥ మా
ధావతలుపు । విడితీరాగా ॥

108. హిందుస్తానిరాగము—ఆదితాళము.

(రాజకుమార, శైలి)

వాదము లేలా । వదరుటలేలా । వాకిలిదిర్యొగదే । అదురును
బెదురును కుదురుగవదలక ॥వా॥ చాలికలెమ్మా । సరగునపొమ్మా ।
తాలిమిమాలిమకే । తెలిసి తెలియకను పలికినబెళుకగు ॥చా॥ ఇడాపు
త్రినిన్ను విడానాడినే ఘడియయెట్లు నడలనేర్తు । అడలికబడలిక సుడి
వడి వెడలెడు ॥ వా॥ ఔరాయిారీతిననుగారించుట । అహాసాహసమే
మందుగ । శరగలగరితలు సురతులనరయర ॥చా॥ నళినాక్షియీవింత
న్యాయంబటె । కేళికిరమ్మనవేమందునే । అలుకలుతళుకులు కులుకు
లునిలసిల ॥వా॥ ఘూలిసుబ్బాఖ్యుని పాలించిన । శూలిసన్నుతనన్నులా
లించుమా । జలిబిలివల్లపుల తెలియుగతలపుని ॥ వారిజనేత్రా । వర
సరగాత్రి । వాకిలిదీసితిరా॥

109. ఆదితాళము.

(బాల బిరాన రావరావె జాలమేల, వలె)

భామ । కవాటమింకదియ్యవేలరేమ । సుమాస్త్రి బారికోర్వ సుగుణభామ । నీమదిరా తామసమ్ । బీయదగా । పీడియుగా ॥భా॥ జౌరా । చరాకుజూపకిందులేచిపోర । ఖరారిసీకుయింత చులకనేల । కోటిగా । చేరిగా । వాకిలిగా । దియ్యనిగా ॥కౌర॥ బోటి । వరాల మాటలాడురత్న పేటి । యిటేలసాహసంబువినయధాటి । మాటలగా । పాటలగా । నీటులగా । మీటుచుగా ॥భా॥ జారా । మరాళమందగమనలెందులేర । సరాసరిగా నేనెదిక్కధీర । ధీరతగా । శూరతగా । క్రౌర్యతగా । జూపకగా ॥జౌ॥ బాల । వసుంధరాతనూజసాధ్విచాల । కలంతలెచ్చు శేయసీకుమేల । చాలగగా । లీలగగా । వాలుగగా । మేలుగగా ॥భా॥ గోల । పరాకునెంచవద్దు కనకచేల । ఖలారిఘూలి సుబ్బరాయపాల । వాలుగగా । మేలుగగా । వాకిలిగా । దీసితిగా॥

110. చక్రివాకము రాగము—ఆదితాళము.

(మంచీసమాయ, మట్టు)

వారిజనేత్రి । వరగాత్రి । వాకిలిదియవె । నేరుశేయమేరగాదు నేరమెంచనేరబోకు ॥వా॥ వారిజనాభ । వరభూప । వాకిలిదియను ॥ వా॥ నేరమెంచనేరబోను । సారసాక్షిచాలుపొమ్మిక ॥వా॥ మధురాక్షి రిమదితాళగజాలను । మారుతూపులిటుచేరా । బాధలన్ని సదమదించనెంచక । వాదమేల శేదదీర్చిబ్రోవుము ॥వా॥ మధుసూధన సుఖగోష్ఠులుచు సీదగుమెదనుమెదనుగదియించి । మోదమొందు మధురవాణులందరు శేదదీర్చ్చిఆదరింతుప్రి పొమ్మిక ॥వా॥ తడవేలను విడనాడగపాడియ అడలిబడలికడువేడా।మోడిసీడిగనుపగూడు పడతుకవాడవాడలేద పాడివెడలెదు ॥వా॥ మిడిమేలపునుడులాడెడి సడవడిపోడిమేడ రహిశేడా । పీడెమందినడలసీడెవడయుగ ఆడిపాడి వేడిగూడుటిసువర॥ వా॥

సలినాక్షిరో పెంళ్లిదేలిస రాతిరెనీకునాకు పాలిమేరా । గేలిదేల చెలిమి చాలవలిగోన జాలిదేలి కేళి శైలి తెలియగ॥వా॥ఫలితాంశము వెలిబుచ్చెద లాలితపాళిముంచుబలిహార । వాలిగర్వహరణశూలిసన్నుత ఘాలి సుబ్బరాయపాలచెలువుడ॥ వారిజనాథ । వరభూప । వాకిలిదీసితి ॥వా॥

111. హిందుస్తాని ముఖారి—ఆదితాళము.

(కాటుగయోభిచువా, మట్టు)

వాకిలిదియ్యగదే । వారిజదళనయనీ ॥వా॥ కోకిలవాణీనా కోరికదీర్చవె । లోకనాయకుడనుగవే । నాకాధిపనుతుడను ॥వా॥ వాకిలిదియ్యనురా । వాసవహృద్వందిత ॥వా॥ శ్రీకరయీతరి సాకులదేలను । నీకథలనువింటీ । నిజముగనుగొంటి ॥వా॥ చరితము తెలిసిన । జాణవైన । సరసతజూపెదవా । సరసీరుహదళలోచని ॥వా॥ భోగిశయనీబాసలుదెలిసెను । యోగిహృదయనిలయా । అగజానుతసదయా॥వా॥ మాటదప్పితనీ । మాయలుపన్నెదు । బోటిరోనీకిది తగదు । పాటిమెరుంగుదు ॥వా॥ నీటుకాడనీ । సాటెవరుందురు । బూటకమేలనురా । హాటకచేల ॥వా॥ అత్తరుయగరుసం । పెగవిరులివెగని । చిత్తముగనుగొనుమా । నిత్తరివినుమా ॥వా॥ ఘాలి సుబ్బాఖ్యా । కవినుతముఖ్యా । లలిఅతులితసౌఖ్యా । లాలితసౌభాఖ్యా॥ వాకిలిదీసితిరా । వారిజదళనయన॥

112. జంఝూటిరాగం—ఏకతాళము.

(చెంగ్లాటలాడేచెలీ, మాదిరి)

తలుపూదియ్యవేబాలా । బాలా జాలా మేలానీవిల ॥త॥ తలుపూదియ్యనుపోరా । పోరా నేరా మేరాఘనర ॥త॥ వలపునిలపలేను పిలుపులువినిన్ను । తలపూలమదినెంచుమా । భామా । లేమా । కోమా । లాంగిరో ॥త॥ వలపునిలుపకుండా । తలపూలువినురాఘ । పిలుపూలుగనివెళ్ళరా । మారా । కార । శూర । గేనార ॥త॥ మ

రుబారికోర్వను । మరుకేళికూడను । మరుమాటలాడాకవే । లేవే । రావే । నీవే । యీవేళ ॥త॥ వరదూడవౌనిన్ను । వాంఛించువారేల । నిరసించుటిదియేలరా । పారా । వారా । ధీరా । గంభీర ॥త॥ పరిహాసమేలను । పరుషంబులేలను । పరమాత్ముడనుగానలె । నారీ । కోరీ । జేరీ । నీరీతి ॥త॥ సరసతవర ఘూలి । సుబ్బరాయపాల । సరసంబులిక చాలురా । రారా । ద్వారా । మూనూ । దీనీతి॥

113. హిందుస్తాని ముఖారి—ఆదితాళము.

(గోదక నా సీత యేదీనలక్ష్మణా, వలె)

వాకిలిదియ్యావె వారీజలోచనీ । జోగతో వేడీతి కోకిలవాణీ ॥వా॥ వాకిలిదియ్యాను వారిజనాభ । పాకారినుతనామ ప్రణవస్వరూప ॥వా॥ ఆకులుపోకలు అరటీఫలాలు । చేకొనినిలచితి జేరీనన్నేలు ॥వా॥ లోకాధిపానిన్ను లోకూలుబలికే । వాక్యములనాలించి వినుపించ నలుకే ॥వా॥ కొంచాపుబుద్ధు లాలించాకుబాల । వంచనచేయూట యదినీకుమేలా ॥వా॥ లంచాములిచ్చీ యీసించిదరినున్న । చంచాలాక్షులవలపించుటమిన్న ॥వా॥ లేసిపోనట్టి యూహాపోహాములేల । కాని నుడులవట్టి కథలేలచాల ॥వా॥ మానుగ వర ఘూలి సుబ్బాఖ్యవినుత । మానుమునీవా మానినులనడత॥ వాకిలిదీనీతి హ్వాయలూగరార ॥

114. హిందుస్తానిరాగం.

(బతియా, హమకీ, వలె)

తలుపూ,దియవే । తడవేలా కామినీ ॥త॥ జాలమేలా । సుగుణశీలా । మానిపాలా । ఇందిరా ॥త॥ తలుపూ,దియనూ । తగవేలాశ్రీకరా ॥త॥ చులకనేలా । తగవులేలా । పగలుమేలా । సుందరా ॥త॥ జాలమాదేలవినుమా । ప్రేమగనుమా । శ్రీరమా । శుభనాకు, గుణధామ, తగవేలా, భామినీ ॥త॥ నేరమానుకులువినుమా । సతినిగనుమా । భారమా । వరనామ, జితకామ, నగలేలా, సుందరా ॥ త ॥

జాజులూ । విరజాజులూ । మల్లెపువ్వులూ । గాంచుమా। మొరవినును, మదిగనుమ, మురిపెంపుమోహినీ ॥త॥ శ్రీవరా । మనవివినరా । మన సుగనరా । శ్రీధరా । యిటుచనుమా, నుడివినుమా, సుబ్బాఖ్యా । పోషణా॥ తలుపూ, దీసితీ । తడవేలాసుందరా॥

సధూవరుల నామధేయముల పాటలు.

115. తోడిరాగము—ఝల్పతాళము.

(ఎంతకఠినమాపనే, మట్టు)

పేరుదెల్ప వేలనే । వారిజాక్షిమాతోనింత వాదమేలనీకువరుని। వాదమేలనీకువరుని ॥పే॥ పేరుయెఱుగకబోరఁటె । సారసాక్షులారా కాల హరణమేల నాకువరుని । కాలహరణమేల నాకువరుని ॥పే॥ పేరు తెలి సిట్టులయితే। పేరుచెప్పమనుచునిన్ను । పేరిరేపణలుచేయుబూ పరి హాసకనుపణతిమిన్న ॥పే॥ తెలియట్టులయితెనేను । తెలియజేసెదా నువిను । నలిననేత్రియాకౌసల్య । నాతిముద్దుతనయుడనుచు ॥పే॥ చా లుచాలీ చతురిమను । చాలునుయీ డతఘుము। మేలమాడ వేళ గాదు । మేలుగనీ ప్రాణవల్లభు ॥పే॥ పరగవినుడీ మీరుయజ్ఞ । పురు షుడిడిన పాయసమును । నారిజాక్షులు తినగకలిగిన । వరకుమారున్యు మైనవాని ॥పే॥ ఎంతచెప్పినగానినీకు । స్వాంతమందు వింతవిడవు । కాంతపంతమేలనీకు । కాంతుసుగుణవంతుడనఘు ॥పే॥ నాకుతెలో శిను లకును । స్నానముచేయించి తుదను । చేరిజలముచుట్టుత్రిప్పి । రక్ష యనెడి పదమునును ॥పే॥ ఏమిమాటలజాణవైతివె । యేమిసొగసు పడాకైనైలివె । కోమలాంగికనిటులవేళాకోళముమ వదలిచాల॥ పే॥ వినుడి తెల్పెద విభునిపేరు । వీనులకింపొదవఘేరు। ఘనుడు ఘూలి సుబ్బ రాయ । పోషుడు శ్రీరాముడుగదె ॥పే॥

116. ఆదితాళము.

(కర్పూరంపు హారతిదే, మారిరి)

గామనీదుభామపేరు । రహించితెలుప సమయమిదె । కోమలాం

గులమేమునిదే । కోటితిమోహనాకారనిధీ ॥రా॥ కోమలాంగులారనానుభా మపేసు నెరుగరటె । యేమిజాగులేలనింక । మేలమాడజొత్తురటె॥రా॥ కాలహరణమైనగాని । కఠినహృదయులనినగాని । చాలగాశ్రమకలిగినసీ । చక్కనినుడివినకవిడమూ ॥రా॥ వినవలెననిమీానునున్న । వినుడికనే తెలుపువది । జనకమహారాజసుతని । జగతినెవరుయెరుగరిది ॥కో॥ దశరథనరసుతుడనని । విశదముగను తెలుసుకూకు । దశముఖహతమానినుత । దశదిశదిక్పాలనేత ॥రా॥ పట్టుపట్టినారుగాన । పట్టువిడువమనగతగదు । పట్టుభూదేవియందు । పుట్టినట్టిపట్టియని ॥ కో ॥ ఏమిమాటలేమిసూటి లేమినీటులేమికేటు । స్వామిపరీహాసమును । సదమడించి సత్వరము ॥రా॥ నలిననేత్రులారనాకు । నాతిపేరు తెలిపెదను । ఘూలిసుబ్బారాయనుత । కామినిసీతాయటనుచు ॥కో॥

బువ్వంబంతిపాటలు.

117. ఆదితాళము.

(వన మెంతో బహుచోద్యము, మోస్తరు)

బువ్వమెంతో బహుచోద్యము । సుదతీ । సువతి ॥ బు ॥ రవ్వాలపీతాలపై పువ్వుబోణిరుక్మిణితో । మువ్వగోపాబాలుడుండగ ॥బు॥ రంభోర్విజాంబుల । జృంభణజూనుము । అంబుజాక్షీ పందిరందున॥బు॥ సరసారసాన్నముల్ । సంఖ్యమీాఱుచిత్రాన్నముల్ । క్షీరాన్నములు శాకముల్॥ బు॥ ఊరగాయలూరుపిండ్లు । వరుగూలు పిండి వంటల్ । సరసమైనదధిఘృతముతో॥ బు॥ పులిహోరపేణీలతో,। హోళిగల్ సోమాసితో । ఘూలి సుబ్బారాయపోషని ॥బు॥

118. ఆదితాళము.

(వహారాజ శ్రీనివాస, ఫణితి)

మధురాక్షీమదనుజనకు బువ్వముమదినిగాంచుమహా । పృథివిని పరీక్షిట్టివిభవ మునుమనెంచుమహా ॥మ॥ ము... తెదీపవుంక్తులటీమహిమునా.

డగా ।. గణుతి శేయజాలనమరగణముగూడెగా ॥మ॥ అత్తరులతోనలికిరి తళుకొత్తపందిరిఁ । చిత్తములరగట్టిరి । చిత్తర్వులిత్తరిఁ ॥ మ ॥ చాలగ ముత్యాలముగ్గులతివలతిగబెట్టిరి । పోలగనవరత్నస్థగిత పీఠములనువేసిరి ॥మ॥ రంగుగబంగారరీటాకులిటులబరచిరి । పొంగుచుఅంగనలు వడ్డనలను నెలమిచేసిరి ॥మ॥ సరసాన్నసూపశాకములును సరసపిండివంటలుఁ । క్షీరాన్నముల్ పులిహోరలుఁ । పొంగలిడ్డెనల్ ॥మ॥ ఊరగాయలూరుపిండ్లు నుండెహెచ్చుగఁ । వరఘాలి సుబ్బారాయ నుతునిగనవె యిచ్చటఁ ॥మ॥

119. ఆదితాళము.

(మగ డైన మేనగలయిన్వని, ఝెలి.)

అలి వేడ్కగనుమతివిభవముగదె శ్రీహరిబువ్వము । శ్రీహరిబువ్వము। లలిసుందరము ॥ అ॥ పచ్చలపందిళ్ళకు జగిహెచ్చినమణితతులు। ముచ్చటగనువిధులు । ముఖ్యంబులుగుణవతులు ॥అ॥ చిత్తముచిగురొత్తగ ఘనచిత్తర్వులు చిత్రించీ । ముత్తెముగనుపెంచీ। మునులుండిరి నవగాంచీ॥ అ॥ సరసోక్తులపరిహాసించుచు సఖియలువడ్డనలనుచేయ। మురిపెంబులు గననీయ। ముదమొందగ శుభకాయ ॥ అ ॥ స్థిరమతి శ్రీమత ఘాలి సుబ్బరాట్నుతికృతిగనుపాడ। సురవరులందరు వేడ । సురుచిరముగ నిటుకూడ॥ అ॥

120. ఆదితాళము.

(బోరినజాలమేల, వలె.)

బువ్వమెంతసొంపౌ । గాంచవే। సతీ॥ బు॥ రవ్వాలపీఠాలను । జన్వసూలువేసిలక్ష్మి । మువ్వగోపాలు నుంచగ॥ బు॥ నాటకంబులన్నియు । వర్ణింపలేరుగ । కంటజూడగోచరమౌనుగ॥ బు॥ భక్ష్యభోజ్యలేహ్య। చోష్యపానీయమ్ములు । లక్ష్యముంచిచేయువడ్డనల్ ॥ బు ॥ బాలికావహంబుల। కోలాహలంబుల। ఘాలి సుబ్బారాయపోషణ ॥

121. ఆదితాళము.

(వర్ణింపగాగలమా, మ్యాసు.)

వర్ణింపగనుతరమా । వినుమా । చనుమా । హరిబువ్వంపు బంతినిగనుమా ॥ వ ॥ కర్ణకుండలధారుడేఘు । వర్ణదేహుడువాలుకుదురగ। పూర్ణచంద్రసమానవదనతో । జూర్ణితర్ణిలోచనుగనుమరిరంభ। పర్ణములనెల్ల ముందునుంచిరి । సువర్ణమయమగు నిరంతరంబును శుభంబుసుఖంబు సుందరము॥ వ॥ సన్నబియ్యపన్నములును సూపములుశాకములును । యెన్నోరకముల పిండివంటలు । మన్ననలుగసి వడ్డనలతో । అన్నలమిన్నల్ వన్నెల చిన్నెల్ కన్నుల గనుగొన॥ వ॥ భూరిదక్షిణలిత్తురట శ్రేం। గారిమెచ్చగ గంధమత్తరు । సారమగుఘనసారవీడెము । లరమరవిడిగొనగానిదె తఱిగాన । వరగాలి సుబ్బరాయాఖ్యానుతువరదూసి॥ వ॥

ఫలహారముల పాటలు.

122. కన్నడరాగము—రూపకతాళము.

(నను బ్రోవరి సాంబ, మాదిరి)

ఫలహారములందు। పంకజలోచనరమ్మిదె ॥ ఫ॥ పాలుపంచదార పచ్చి। ద్రాక్షసీమరేగు కమల । ఫలములన్ని పసిడిపళ్ళె। రముల నుంచియిందుతెచ్చె ॥ ఫ॥ నిమ్మకదళిమామిడి దా । నిమ్మజామకిచ్చులులును । సమ్మదమున నేరేడులు । సీతాఫలరామాఫల॥ ఫ॥ పనసపంపరపనసానాస । జాంచేదిపాలవెలగ । ఘననారింజయు బత్తానారింజయుగని రంజతముగ ॥ ఫ ॥ పుష్పగుండూరీ పురీశ । పుదధిరాజసుతహృదేశ । మెప్పుగనుమ మధురభాష । ఘాలి సుబ్బరాయపోష ॥ఫ॥

123. ఖమాసురాగము—ఆటతాళము.

(సరిపరమన, మోస్తరు)

ఆరగించుము తారహారసుధీర ఫలహారంబుల । సూరిజనమం

దార భక్తవిహారవర రకరకముల ॥ఆ॥ వడలు అతిరసములును ఆమ। వడలు బూందీహొలిగల్ । కుసుములుప్పుమా మినుపముద్దలు। కజ్జకాయలు బూరెలు ॥ఆ॥ లడ్డుజిలేబీ బంగాళాభాత్ । వంగీభాతులు। యిడ్డెలుమైసూరుపాకుదూది ఫేడాదోసెలు॥ఆ॥ బందిఫేణీ।అమృతఫేణీ। బర్ఫిహల్వాబొరుగులు । మధురమణుగుబూలుపకోడీలుకారంపూసలు॥ ఆ॥ సుఖియలటుకులు చక్కిలాల్ సుచిసుండ లిందునగాంచుమా । సుఖదవన వర ఘూలి సుబ్బరాయ కృతినూహించుమా ॥ఆ॥

విడెములందు పాటలు.

24. ఆదితాళము.

(బిడబిడిమను నిసదిమ, ఘణితి.)

మసపులుగొనుమిదె మదనజనకవర। మందరగిరిధర మధుకైటభహర। పుడమితనయ బిలుచుచున్నదిక తడవుసేయకను దయగనినరవర ॥మ॥ పసందుగల వరపండుటాకులవి। పొసంగనొదగు పచ్చిపోకలతి। గాసుగంధ ద్రవ్యములిందు నమరెను। వసుంధరాత్పతి సుబ్బరాయనుత ॥మ॥

125. బ్యాండుసర్ఫరము—ఆదితాళము.

(నినుపధింతుదానవ, ఝైలి)

మసపులందుమాధవ। మృదుమధుర బాషభూషివ। కమునపిగిని చోదవా। సతికిడకుచంగజాలవ। విడెమింకచేయంగ సంకోజమా। విసిగానటులుండ సమంజసమా॥ మ॥ హెచ్చులేతయాకులు। మతిమెచ్చుకిలుగుపోకలు। అచ్చుజాజికాయలు। రుచిహెచ్చురోజయాలకుల్ । పచ్చకర్పూరము మాక్తికాయుతి। సమ్మానిమిదె ఘూలి సుబ్బక్చితి ॥మ॥

126. కల్యాణిరాగం—ఏకతాళము.

(బాలా వడేం, మట్టు.)

ఏమెమందుకొమ్మా। నీచేనెనుగినునొమ్మా। యీనుడసడిగైకొ

మ్మా। నిను। వేడి। గూడి। పడతులొచ్చిరిగ వేగ॥ పీ॥ హెచ్చు లేతయాకు
ల్। మతి। మెచ్చకలుగుపోకల్। రుచి। హెచ్చుజాజి కాయల్ । సతులు।
ముచ్చట। మీరాగ। తెచ్చివచ్చిరి వేగ ॥ పీ॥ పారిజాతువినుమా । యీ
నారీమణినిగనుమా। నినుకోరివచ్చెచనుమా। జాపత్రి। ఘనసార। మృగ
మద। ములగూడి గట్టి॥ పీ॥ చలమేలగోపబాల। సరసంబనందబాల। ఇల।
ఘూలి సుబ్బకవిపాల। పీ। కులుకు। తానిటుగని। కులుకూచు। నిదె
చని॥ పీ॥

127. కాంభోజి—ఏకతాళము.

(ఇక నేమందు నే చెలియా, వలె.)

ఘనసారవీడెమందుమా। ఓగానలోలరవికులవతంసమా॥ ఘ॥
పండుటాకులాను। పచ్చిపోకలాను। నిండుప్రేమతోడ। నిండినీకిచ్చేద॥
ఘ॥ పచ్చకర్పూరము। పరగగమృగమదము। హెచ్చాగజాపత్రి। జాజి
కాయలాతో॥ ఘ॥ కూరిమితోపచ్చి। కొబ్బరికురిడిని। గరిమనుసుగం
ధ। ద్రవ్యంబులాతోడ॥ ఘ॥ సూటిగవర ఘూలి। సుబ్బరాయవినుత।
హాటకచేలరవికోటిమోహనాంగ॥ ఘ॥

128. భువనరంజని—చాప్ తాళము.

(నాదుమనవి, మాదిరి.)

వీడెమొసగెతనసతికిక। వేడుకలనుగనివడిగక ॥ వీ॥ బంగరుప
ళ్లెరమునుగొనినంతక। రంగుగవక్కలుఆకులుచేర్చెక॥ వీ॥ జాజికాయ
జాపత్రియేలకుల్। తేజలవంగములందునదేలక॥ వీ॥ పంకేరుహాదళిలో
చనుడింకక। కుంకుమపువ్వునుపొంకముజేర్చెక ॥ వీ॥ లాలితగుణుడతి
లాలనచేసి। ఘూలి సుబ్బకవికృతివినిదాసి॥ వీ॥

పానుపుమీాద బొమ్మవప్పగింతల పాటలు.

129. ఆదితాళము.

(కానసైతిసేతివు, వలె.)

ఒప్పగింతుగైకొను। వంతవిడచిబాలను నప్పగానుదీారును

మేమువియ్యమందను ॥ఒ॥ కలిమిలేములెంచక । కలసిమెలసిమించిగ । బలిమిచెలిమినుంచగ । పలుకుపలుకుమెండుగ ॥ఒ॥ చాలినమాటలెంచమేలు । గాలకాలమింతెచాలు । ఘాలి సుబ్బరాయపాలు । గాంచుచుండు సుగుణజాలు ॥ఒ॥

130. ఆటతాళము.

(అసావేర్యరాగ, మట్టు)

వియ్యమంద । చయ్యానసీబాల గైకొమ్మచాల ॥వి॥ ముందు వెనుకనుచూచి। మురిపెములతనిసీ। అందాముగను మనమా । సందముగ వెలసీ ॥వి॥ మామాటమాదిగా । మీమాటమీదిగా । మీమదినెంచక। మీకుమిక్కిలిగా ॥వి॥ వలనొప్ప జ్ఞాపకా । ధర్మములుగలుగగను । ఘాలి సుబ్బారాయ । కవికృతికదును ॥వి॥

ఒప్పగింతల పాటలు.

131. ఆదితాళము.

(బహుశోకంబాయెను, మాదిరి.)

ఏలాగునంపూదీబాలామణిని । యీబాలామణిని । పసిబాలానాఖనినీ ॥ఏ॥ అలివేలవేశిగుణజాలాగనీని। గుణజాలగనినీ । వజ్రాలగనినీ ఏ॥ కోటికముకుజొచ్చ నిదికొత్తగనుక । యిదికొత్తగనుక । మత్తెమెత్తనవక ॥ఏ॥ పనిపాటలెరుగాని పసికూనను । యీపసికూనను । నీనసిగందును ॥ఏ॥ ఘాలి సుబ్బాఖ్యాకృతి తేలీపాడగను । కృతితేలీపాడగను । మతిజాలిగూడగను ॥ఏ॥

132. కాఫీరాగము—ఆటతాళము.

(రాజాదుఃఖకారణంబు, మోస్తరు.)

అమ్మనిన్ను అత్తవారియింటికనిపెద । సమ్మదమున కీర్తితేగ సంతసించెద ॥అ॥ అత్తమామలాజ్ఞలకును అణగియుండుమా । పెత్తనములకేగబోక పేరుగాంచుమా ॥అ॥ ముందువెనుకలరయుక ముఖ

స్తుతులనందకే । కందవేశి కఠినమానసు చెందబూనకే ॥అ॥ నగుమొగ ముర నలుగురితో నగుచునుండవే । బిగువుపగజిబిజియు కఠినబింకమి నువవే ॥అ॥ దేశకాలపాత్రములను తెలిసికొనగదే । శ్రీసుఘూలి సుబ్బ రాయస్తుత్యు కొలువవే ॥అ॥

133. తోడిరాగము—జల్వాతాళము.

(ఎంతకఠినమానసే, ఫణితి)

అమ్మపోయిరాగదే। ఇమ్మహిని విడచియెటుల యుండుమె నేనెరుగజాల ॥అ॥ సమ్మతిగామీయత్తవారి। నెమ్మిభవనమునకు నేను । అమ్మజానికమ్మ భక్తసొమ్మటనుచు యెమ్మలాడి ॥అ॥ బిసరుహదళస మను నేత్రి । అసదృశగుణసాంద్రగాత్రి । బాసలందు యశముతోను వాసిజెందుభాసురాంగి॥ అ॥ సాహసములెందుమీను । కూహాపోహాలం దగూడు । బహుజనాళిమెచ్చ అహంభావమీడు మోహనాంగి॥ అ॥ కారశిలపురీశుడఖిల । సాక్షిభూతుడతులయశుడు । ధీర ఘూలి సుబ్బ రాయదాసనుతుడు జంటనుండ ॥అ॥

134. రూపకతాళము.

(నేటికినీగుణము తెలసెరా, మన్ట.)

నాసుతనీవెటులబోత్రితువో రామ । వేసభాషణోసములను । యె రుగనుగదరారామ ॥నా॥ వంటిగనూ విడచియెపుడు । యుండకుగదరా రామ। జంటగనెను వెంటనంటి । యుండునుగదరారామ॥ నా॥ మాయ మర్మమెరుగనియు। మాయకిగదగారామ। బాయుసిభయభక్తితోడ। భా సిలుగదరారామ॥ న ॥ భారములనుగనుచుమెలగే । భామినిగదరారా మ। సావధానమందునేర్పు। శక్తిగలదురా రామ॥ నా॥ లాలితాంగజాలి బూని। పాలించుమురా రామ। ఘూలి సుబ్బరాయదాస। కవినుతవిసరా రామ ॥నా॥

135. ఆదితాళము.

(గౌతమవనమిది, ఫణితి.)

నాప్రియపుత్రినియముగనేలుమ। సుప్రసన్న హరిసూర్యవంశోత్తమ। అప్రమేయమునియాగసంరక్షణ। యోప్రియరాఘవయోఅభవా ॥నా॥ ఎక్కువశ్రీమలకు నేరను సైపను। ధిక్కరింపులనుదరినుంచాదు। చక్కగనాజ్ఞలశిరమున దాల్చి। అక్కజముగమదిలెక్కమెలంగును॥ నా॥ లీలలశ్రీడకుదేలిన బాలను। పోలగసాధ్విని। బోల్చగను। లీలామానుష దేహానుగ్రహ। ఘూలి సుబ్బకవినుతపదయుగళ ॥నా॥

రాసక్రీడలపాటలు.

136. ఝ్యాంఝుస్వరము.

(రాసకేళివిలాసము, శైలి.)

రాసక్రీడలసల్పగ। రారెరమణులార వేగ ॥రా॥ హాసము దరహాసము మనోల్లాసముగదరే। వాసవార్చితుజేరి। వ్యాయబాగమది కోరి ॥రా॥ ఇంపులతలచినమనకును। బెండ్లబోల్చగవచ్చును। ఇంపులపాదరింపులు పూబోంపులుగాంచరే। కండ్లజూచిన పుడమిరేండ్ల వైభవము మను ॥రా॥ సకలలోకనాథుడు సర్వసాక్షిభూతుడు। యేకముగ రాకయున్న నుతులుసల్పక। సాకులేలను ఘూలి సుబ్బాఖ్యనుతుశౌటి ॥రా॥

137. ఆదితాళము.

(నగుమొగముని బల్ సొగసుగ, వలె.)

రమణులందరమిటుచేరియు రాసక్రీడలసల్పుదమా। ఆహాబల్ క్రీడలుసల్పుదమా ॥ ఆ ॥ ర ॥ చక్రికోపుజడకోపుల వేయుచు చక్రిని కూడుదమా। ఆహాబల్ చక్రిని కూడుదమా॥ ఆ॥ ర॥ సైకతతిన్నెలపై నృత్యములనే సరసకుచేరుదమా। ఆహాబల్ సైగలుచేయుదమా। ఆ॥ ర ॥ ఘూలి సుబ్బరామాఖ్యపోషు శ్రీకృష్ణునిగాంచుదమా ఆహాబల్ కృష్ణునిగాంచుదమా॥ ఆ॥ర॥

138. హిందూస్తాని.

(దీలవన్ఁచబహారకా, మట్టు.)

రాసక్రీడాల దేలగారా వేమె నీవుయింకసుందరీ ॥సుం॥ సుం ॥ సుం॥ సుం॥ రా॥ పొన్నపొగడాలు నారి। కేళాఖర్జూరతరుల। వన్నెలుచూచుచు। వన్నెచిన్నెలతో ॥రా॥ జాజిసంపెంగసన్న। జాజిరోజాలపొదల। తేజాముగాంచుచు తేకూవడాగూచు ॥రా॥ అర్కకుముద చంద్రాభ్యుదయునివేడి। సార్థకముగ ఘూలిసుబ్బార్యుతునిగూడి ॥రా॥

జలక్రీడలపాటలు.

139. హిందూస్తాని.

(మిరెజో ఁకీతాం, మాదిరి.)

జలకేళినిదేలా జాగేలమేలాబాలరాగదే ॥బా॥బా॥ గంగాతరంగిణి తరంగపరంపర లుప్పొంగుట మదిగాంచి। రంగుమీరగ। రాజసముగ। రాజీవాక్షీరయముఁవీవు॥ జ॥ ఒకరొకరికరములు నొకరొకరుపట్టుక నోపికమీరాగను। యేకముగాను। జోకమీరను। రాకపోకలఁ। కుమీరగఁ ॥జ॥ శ్రీరమ్యాంబగు మార్గశీర్షమున సరసముగ నీసరసజేరి। ధీరత ఘూలి సుబ్బరాయాఖ్య దాసపోషకుదరిజేరకోరి॥జ॥

140. ఆదితాళము.

(రమియించు మోహనాంగ, మోస్తరు.)

జలక్రీడసల్పుదామా। జలజాక్షుగూడుదామా। జతలూగ నేర్పుడుదామా। జలముఁదిగుమా ॥జ॥ వినుమా। చనుమా। వాదమేలనేవేడుకఁగదుత। కొలనందుచేరియుండగఁ। కోర్కెలెల్లగూడ మొందుగఁ। మోహానుముఁకునిచ్చుటఁ। మేలముల్। నికవదలఁ। బాలా। చాలా। వాలుగ సుబ్బయవరదుని విడెగని ॥జ॥

141. కురంజిరాగము—ఆదితాళము.

(శివదీక్షాపరురాలనురా, వజిరి).

జలకేళిసలుపాచసరే। యూజాగుసుమనఁ విమునజాలరవె। జల

జాతుడిదు నాజ్ఞగైకొనరే। జాగరూకతలు మేలొనరె॥ జ॥ అలివే
ణులు కొలనుగనుగొనరే। అఘహరునికరము కరములకుజేర్పరె। స
లిలమందున కేళిసలుపరె। సారెసారెకు బిలువవలయునరె॥ జ॥
వివిధాభరణము లురమూనమెరయు। వివిధగతులతో చిత్రములరయ
నవరత్నకంకణములు కరముల। నవహాయిద్యములుగ క్వాణముసలు
ప॥ జ॥ శుద్ధమైన మనసులబూనరే। పరిశుద్ధ మాఘమాసముగారె।
వద్దికగాను మనసులుసిలుపరే। వరఘాలి సుబ్బార్చితు మడిగనరే॥ జ॥

లాలిపాటలు.

142 (చాలుపో పదనము, శైలి)

లాలీపాడెదవిను। నలినాయతలోచని॥ లా॥ బాల। గుణజాల।
వరశీల। రహిముద్దుబాల॥ లా॥ కొమ్మ। ముద్దుగుమ్మ। లక్ష్మమ్మ।
రతనంపుబొమ్మ॥లా॥శీత।పూతచరిత।దాసభరిత। సుబ్బాఖ్యవినుత॥లా॥

143 కీరవాణిరాగము—ఆదితాళము.

(బోధ్రివజాలమా, మట్టు)

లాలినూచెదా। నీలనీరదనిభాంగరంగనీకు॥ లా॥ బాలగోప
బాలనందబాలముద్దుబాలనీకు॥ లా॥ సాక్షిరూపకా। మోక్షదీక్ష
పక్షితురగకరుణాకటాక్ష। అక్షీణకృపాకటాక్ష లక్ష్మిలోలశత్రుశిక్ష॥
లా॥ భూతలేశ్వరా। యతితతేశ అతులితగుణవిశేష। చతురాననజన
క చతురచరితసకలమానసపోష॥ లా॥ నలినలోచన। వాలిగర్వసర్వ
భంగజలజనాభ। ఘాలిసుబ్బారాయ దాసకవితవంద్యకామరూప॥లా॥

144 బ్యాగ్ రాగం—ఏకతాళము.

(రా రాక్షీలోలా, మాదిరి)

భోగాంచితలాలీ। నాపాలీ। పెన్నిధిగుణశాలి॥ భో॥ యోగని
ద్రియందేలెడినిన్ను। యోగాంచితుడందురి। నగధరయోగాంచితు
డందురి। యోగాంచితుడందురి। తనయా। యోగులుగనుగొందురి॥భో॥

కాలిగజ్జెలు కడియములందెలు । గనముద్దులుగారా । జిలిబిలిగనముద్దు
లుగారా । గనముద్దులుగారా । తనయా । వినసుస్వరములుమీరా॥ భో॥
ఘూలిసుబ్బకవికృతివినిబ్రోవ కరుణనుగనలేవా । బలిహరకరుణనుగన
లేవా । కరుణనుగనలేవా । తనయా । కనికరమునుగావా॥ భో॥

పుట్టినరోజు పండుగపాటలు.

145 ఆదితాళము.

(ఆయనుగకర్పూరపు, మట్టు)

శ్రీహరియదుకులమునను జనించినదినమీసుదినముగాదా యో
సతి॥ ది॥ శ్రీ॥ అరయగహరిజననంబుచతుర్దశ । భువనములకునామో
దం । ధరసజ్జనులకు ననుకూలం॥ శ్రీ॥ నేడీయాసుదినంబునమరెనిక ।
వత్సరపండుగజేతము । బహువుత్సవముల నొనగూర్తము॥ శ్రీ॥ ఎంత
టిపున్నెమొ యెంతటిభాగ్యమొ । ఇంతులారతిలకింతము । సంతసము
ను గనుగొందము॥ శ్రీ॥ శౌరికిభూషణాంబరములువాల్తము । విరుల
దండలనువేతము । కోరివేడుకలుచేతము॥ శ్రీ॥ తీయగకర్పూరపు హారతు
లెత్తుదము । ఘూలిసుబ్బాఖ్యునికృతము । పాటలుబాడుదము॥ శ్రీ॥

146 ఆటతాళము.

(ఇభరాజవరదా, మాదిరి)

వరలక్ష్మిజననంబందెనే యీాదినముసుదినంబే । మనమందర
మునిందే । వేడుకలుచేయగనిలెండే॥ వ॥ పుట్టినరోజౌటదీనినేడాది పం
డుగయంచును । మనమందరమునిటుచనుచును । వందనములను నిడు
చును॥ వ॥ మణిభూషణాంబరములనునిడి సతినిసిగ్గుచేసి । రతనంపువేదిక
నువేసి । సఖకూర్చుండమనమటుడాసి॥ వ॥ కస్తూరిచందనమగరుపన్నీ
రత్తరులనిటుగూర్చి । పేరంటాండ్రములగూడి । జయ । మంగళములను
బాడి॥ వ॥ ఇలఘూలి సుబ్బారాయకవినుత యింతిపేవనుచు । విరు । లెల్ల
గనుమనుచు । మది । నుల్లసమునుగొనుచు॥ వ॥

వరపూజపాటలు.

147 ఖమాసురాగం—ఆదితాళము.

(ఏవరంబులేలనో, మట్టు)

మేలనియీవరునిపూజ సల్పనేగుమా। జాలమేలకాలహరణ మీాడగాంచుమా॥ మే॥ పాద్యార్ఘ్యాచమనములన్నియిచ్చియు। హృద్యంబుగ షోడశోపచారములర్పించియు॥ మే॥ నవవాద్యంబుల నులవిని మోాగియించి। సవినయముగభక్తిశ్రద్ధలిందువహించి॥ మే॥ లాలితముగకన్నె నిత్తుననుచు చెప్పియు। ఘాలిసుబ్బరాయదాసకృతిని జేర్చియు॥ మే॥

148 కాఫీరాగం—ఏకతాళము.

(రామనేజటాయువు, మాదిరి)

వరునిపూజశేయరారె వివరము లెరిగీ। యీాతరినిసరసముల చేవరుసనరణికినరగీ॥ వ॥ కానుకలను కట్నములను కరుణతోనిచ్చి। మానుగకన్నియ నిత్తుమనుచునుమెచ్చి॥ వ॥ పానకంబువిందియులను పరగగనిచ్చి। పూనినూతనాంబరములిచ్చి పూనికనొచ్చి॥ వ॥ ఉత్సవమును జరిపి విడిదినదనముచేర్చి। ఉత్సాహముమీార సుబ్బయార్చితుగూర్చి॥ వ॥

దంపతుల వర్ణనలపాటలు.

149 అఠాణరాగం—రూపకతాళము.

(సర్వేశ్వరుండపుడు, మాదిరి)

బ్రహ్మానందంబవునే ఈదంపతులనుగన। బ్రహ్మజ్ఞానవిస్ఫూర్తి తాంగులు భాసురాకారులను గనుగొన॥ బ్ర॥ సరసగానసాహిత్యముల కును। సరస్వతిజలజాసనులనుబోలు। పరగగభోగములకతుల। శచిసంక్రందనులబోలు॥ బ్ర॥ బుద్ధిసూక్ష్మములకును బృహస్పతిసిబోల్చగనునచ్చును। ఇద్ధరాయువులకును మార్కండేయులయననచ్చును॥ బ్ర॥ మనమునసూహింపగ శ్రీ। లక్ష్మీనారాయణులనొప్పు। మానుగనరుంధతివశిష్ఠుల మహాత్మ్యములకరయనొప్పు॥ బ్ర॥ లాలితముగ దంపతుల

ను లలినిబంగరుగద్దియలనిడి। ఘూలిసుబ్బరాయదాసకవిత పాటలు బాడనెమ్మది॥ బ్రి॥

150 బేహాగ్ రాగం—రూపకతాళము.

(కన్నడదేలానె, మాదిరి)

తామరసాక్షిరో పెండ్లిదంపతులను గనుగొనగదె। వేమరకను యీసొబగులు యిందునగనుగొందముగదె॥ తా॥ ఈమజోడుగూడెను మఱివేడుకలొనగూడెనుమన। వాడవాడవనితలుగని వర్ణించియు వివరించిరిఘన॥ తా॥ మోములుచందురినిబోలు ముంగురులిందు్రనీలములు। కాముని సన్నిభశరీరులు। కరితుండముశోహాస్తములు॥ తా॥ లాలితనవరత్నసరములమరెయురముమెరయగా। ఘూలి సుబ్బరాయ దాసను తుడుమెచ్చిబోవ్రగా॥ తా॥

ఔపాసనముపాటలు.

151 జంఝూటిరాగం—రూపకతాళము.

(అశ్వమేధముఖముచేసి, వలె)

అంబుజాక్షురార ఔపాసనపువేళిదె। కంబుకందరి వ్రేలుబట్టుక కరుణించుడదె॥ అం॥ వరపాలాశరావిచందనాదిసమిధలు। సరిసముగ నుబట్టివేల్వ చెందుసౌఖ్యముల్॥ అం॥ గోదధిక్షీరములుఘృతము కోర్కెమీరగను। విధిగవీతిహోత్రునకు జేర్చవేడను॥ అం॥ ఇంద్రచంద్రలోకముల భోగేంద్రులాదురు। చంద్రసూర్యనయనురామ చంద్రుగొల్తురు॥ అం॥ ఉప్పుగుంటూరీపురీశుడురగతల్పుడు। మెప్పువడయు ఘూలి సుబ్బరాయపాలుడు॥ అం॥

152 ఆటతాళము.

(ఒకనివ్యపురుషుడు, మట్టు)

సరసాంగి ఔపాసనముకురావే। మునిధ్యుచుసీవరుని వ్రేలుబట్టుకోవే॥ స॥ తండులములుకడిగి తక్షణమివవే। నిండువేడుకతోనా

హుతులర్పించవే॥ స॥ అహరహమును అగ్ని కార్యమాసరమే। సహ
కుటుంబులు యీసరణిగైకొనరే॥ స॥ కడమనుభస్మరక్షను పాలము
ను। నిడియునుసుబ్బాఖ్యనుడు లెంచియుందు॥ స॥

మిథునవీడెములపాటలు.

153 కాఫీరాగము—ఆటతాళము.

(రామునంపినభయ్య, మోస్తరు)

మిథునవీడెములనంద। మోదమొందాగరారె॥ మి॥ చలువ
పందిరిక్రింద చెలువమరగపాన్పుపైన॥ మి॥ మిథునదంపతులుందు।
సదమలముగనుండు। విహగసముహముందు। వేడుకజూచియుండు॥ మి॥
చతురిమమేలనిక। చాలునురారమ్మిక। నాతివరఘాలి సుబ్బ। రాయ
కవికృతిగూడగ॥ మి॥

154 కాపీరాగం—రూపకతాళము.

(చిన్నపమయ్యా, మాదిరి)

మేలనిరారే। మిథునవీడెమూలనంద॥ మే॥ చాలగయీపెండ్లి
దంపతులనుచూచి సంభ్రమమున॥ మే॥ సుందరమొందిసూటిగ సరస
ములనొంది। అందమైనవక్కలాకు। లందరమునుగైకొనగను॥ మే॥
దంపతులనుగాంచి। సొంపుగమనభక్తలెంచి। ఇంపుగమనకందియ్యాగ।
నికసిగ్గులుచాలించియు॥ మే॥ దక్షతనలలక్ష్మీనారాయణులన మెప్పను
రిల। యీక్షణముం మీరందరు। సుబ్బార్చితుడని మనముల॥ మే॥

కుచేలోపాఖ్యానము పాటలు.

155 ఆదితాళము.

(రామమంత్రము, మస్తు)

శ్రీగజానన। ముని। చిత్తఖేలన। ఆగమాదిసన్నుత అఘాలౌఘ
పాలన॥ శ్రీ॥ యోగిపోషణా। బహు। రాగశోషణా। నాగయజ్ఞసూ
త్రవితతినమలధారణా॥ శ్రీ॥ లాలితోన్నతా। నన। మాలిసేవితా।
